క్లుప్తంగా

విద్యా సామగ్రి పంపిణీ



విద్యాసామగ్రి పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

గుత్తి రూరల్: బేతాపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన దాత పి.మనోహర్ తన తండ్రి దివంగత పి.శ్రీనివాసులు జ్ఞాపకార్థం పాఠశాలలోని 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మహాలక్ష్మి మాట్లాడుతూ పిల్లలను చదివించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. దాత మనోహర్‌ను పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు రామకృష్ణయ్య, సాధన, శివప్రసాద్, సులోచన, రవీంద్ర, నరేంద్రగౌడ్, నిరుపమ, చంద్రకళ, మాదన్న, రత్నకుమారి పాల్గొన్నారు.

రాజరాజేశ్వరికి చీర, సారె



చీర, సారె తీసుకెళ్తున్న దృశ్యం

తాడిపత్రి అర్బన్: ఆషాఢమాసం శుక్రవారాన్ని పురస్కరించుకుని చింతల వెంకటరమణ స్వామి తరపున రాజరాజేశ్వరి అమ్మవారికి చీర, సారె సమర్పించారు. ఉదయం స్థానిక చింతల వెంకటరమణస్వామి ఆలయం నుంచి ఆలయ ధర్మకర్తలమండలి అధ్యక్షుడు బాణా నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్మకర్తలమండలి సభ్యులు, భక్తులు ఆలయానికి చీరసారెతో ఊరేగింపుగా బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ ఆలయ పాలక మండలి చైర్మన్ పోలిశెట్టి ఆంజనేయులు, సభ్యులు, ఆలయ అర్చకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం తీసుకొచ్చిన చీరె, సారెకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాజరాజేశ్వరి అమ్మవారికి సమర్పించారు.

నేడు పార్కు ప్రారంభం

తాడిపత్రి: సజ్జలదిన్నె సమీపంలో పెన్నా నది ఒడ్డున నూతనంగా నిర్మించిన పార్కును శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించనున్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని పార్కుతో పాటు వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. అంతకు ముందు ఆయన పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద జరిగే జయంతి వేడుకల్లో పాల్గొననున్నారు.

'గేట్స్'లో హ్యాకథాన్



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

గుత్తి: పట్టణ శివారులోని గేట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో శుక్రవారం ఐడియా క్లబ్ ఆధ్వర్యంలో హ్యాక్ ఏ బైట్ అనే పేరుతో జాతీయ స్థాయి హ్యాకథాన్‌ను నిర్వహించారు. గుంతకల్లు రైల్వే డివిజన్ సీనియర్ డీఎంఈ మంగాచార్యులు హాజరై మాట్లాడారు. హ్యాకథాన్‌ను కంప్యూటర్ ప్రోగ్రామర్లు, ఔత్సాహికులను ఒక చోట చేర్చి కొత్త సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్‌లను మెరుగు పరచడానికి ఉపయోగిస్తారన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో దేశం సాంకేతికతను అందిపుచ్చుకుంటుందన్నారు. అనంతరం ఐటీ, వెబ్ అప్లికేషన్ డెవలప్‌పై అవగాహన కల్పించారు. హ్యాకథాన్‌లో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. గేట్స్ డైరెక్టర్ వాణి, ఎండీ రఘునాథ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సురయ, నిర్వాహకులు కన్నప్పన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

నార్పల: నరసాపురం క్రాస్ వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. రంగాపురానికి చెందిన చంద్రశేఖర్‌నాయుడు తన పనుల నిమిత్తం శుక్రవారం మండల కేంద్రానికి బైక్‌పై వచ్చాడు. పనులు ముగించుకొని స్వగ్రామానికి వెళ్తుండగా నరసాపురం క్రాస్ వద్ద బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆ తర్వాత జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తీసుకెళ్లారు. ఘటనపై ఏఎస్‌ఐ నాగరాజు దర్యాప్తు చేపట్టారు.

జగనన్న సురక్షతో అర్హులకు న్యాయం



గుంతకల్లుటౌన్: మహిళకు ధ్రువపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



గుంతకల్లుటౌన్: ధ్రువపత్రాలు అందిస్తున్న చైర్‌పర్సన్ భవాని, వైస్ చైర్‌పర్సన్లు మైమూన్, నైరుతిరెడ్డి



ధ్రువపత్రం అందిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

- గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లుటౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులందరికీ వందశాతం మేలు జరుగుతుందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 31వ వార్డు కౌన్సిలర్ బి.నగేష్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే పేదలకు 11 రకాల ధ్రువపత్రాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసమస్యలకు సంతృప్తికర స్థాయిలో పరిష్కారం చూపడంతో పాటు అర్హులకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో మోసపూరితమైన హామీలిస్తూ అధికారం కోసం వెంపర్లాడుతున్న టీడీపీ అధినేత చంద్రబాబును ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మి మోసపోవద్దన్నారు. గతంలో చంద్రబాబు 600 హామీలిచ్చి వాటిని నెరవేర్చకుండా ప్రజల్ని మోసం చేశాడని గుర్తు చేశారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా పేదప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. మున్సిపల్ ఆర్‌ఓ నాసిర్‌హుసేన్, మున్సిపల్ మాజీ చైర్మన్లు రామలింగప్ప, జింకల రామాంజనేయులు, మెప్మా టీపీఆర్‌ఓ మోహన్, సీఎంఎం భవాని తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రక్ష..జగనన్న సురక్ష

జగనన్న సురక్ష పథకం పేదలకు భరోసానిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్లు మైమూన్, నైరుతిరెడ్డి తెలిపారు. శుక్రవారం 23వ వార్డులో మైమూన్ ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్షలో అర్హులైన పేదలకు ధ్రువపత్రాలను అందజేశారు. అలాగే 3వ వార్డు కౌన్సిలర్ గంగమ్మ ఆధ్వర్యంలో మిల్లుఏరియాలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లావణ్య, టీపీఎస్ అబ్దుల్‌సత్తార్, వార్డు ఇన్‌చార్జ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పామిడి: పాళ్యం గ్రామంలో శుక్రవారం సర్పంచ్ రామాంజనేయులు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మండల స్పెషలాఫీసర్ అప్పాజీ, డీటీ జీ లక్ష్మినారాయణరెడ్డి, ఈఓఆర్డీ బీవీ శశికళ 254 మందికి ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ పెమ్మక చంద్రశేఖర్‌రెడ్డి, జోజోడే కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పైసా ఖర్చు లేకుండా ధ్రువపత్రాలు

తాడిపత్రి అర్బన్: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వం పైసా ఖర్చు లేకుండానే ఇంటి వద్దే ధ్రువపత్రాలను అందజేస్తోందని ఎమ్మెల్యే పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సంజీవనగర్, భగత్ సింగ్ నగర్ వార్డు పరిధిలోని సచివాలయాల్లో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతోందన్నారు. గతంలో వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగేవారన్నారు. జగనన్న ప్రభుత్వంలో ఇంటి గుమ్మం వద్దకే ప్రభుత్వ సేవలు వస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా 260 మందికి ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.రవి,ఆర్‌ఐ రవి, టీపీఆర్వో సతీష్‌కుమార్, సిబ్బంది, వార్డు సెక్రటరీలు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

శింగనమల: సీ.బండమీదపల్లిలో శుక్రవారం జగనన్న సురక్ష పథకం కార్యక్రమం నిర్వహించారు. డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి పలువురికి ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఎంపీపీ యోగేశ్వరి, సర్పంచ్ సరోజమ్మ, తహసీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపీడీఓ నిర్మలాకుమారి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎన్‌వి నారాయణ, నాయకులు వెంకటరమణ, నరసింహారెడ్డి, నీలకంఠారెడ్డి, తిరుపతయ్య, వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి రవి కుమార్‌నాయక్ , శ్రీనివాసులు, లోకనాథ్, ప్రమీల, మంజుల పాల్గొన్నారు.

యల్లనూరు: బొప్పేపల్లి గ్రామ సచివాలయంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 217 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈఓఆర్డీ విజయశేఖర్ నాయుడు, డీటీ శ్వేత, ఏఎస్‌ఓ కల్పన, ఏపీఎం ముత్యాలప్ప, ఏఎస్‌ఐ శ్రీనివాస గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ జయంతి

గుంతకల్లుటౌన్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను శనివారం ఉదయం 8:30 గంటలకు మెయిన్‌రోడ్డు వైఎస్సార్ సర్కిల్ వద్ద నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు బి.సుంకప్ప శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

పామిడి: పట్టణంలో వైఎస్సార్ విగ్రహం వద్ద శనివారం దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించనున్నారు. ఈమేరకు వైఎస్సార్‌సీపీ పామిడి మండల కన్వీనర్ కే నారాయణరెడ్డి, జెడ్పీటీసీ ఎల్ శోభారాణి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్ రెడ్డి, పార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు జోజోడే కుమార్, హరినాథ్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

గార్లదిన్నె: స్థానిక బస్టాండ్ సర్కిల్ వద్ద శనివారం ఉదయం వైఎస్సార్ జయంతి నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

గుత్తి రూరల్: మాముడూరులో ఓ మహిళ శుక్రవారం ఆత్మహత్యకు యత్నించింది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చాముండేశ్వరి కొన్ని నెలలుగా కడుపునొప్పితో బాధపడుతుండేది. పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నప్పటికీ ఫలితం లేకపోయింది. తీవ్ర మనస్తాపానికి గురైన చాముండేశ్వరి ఇంట్లో ఎవరూ లేని సమయంలో మోతాదుకు మించి మాత్రలు మింగింది. అపస్మారక స్థితిలో పడిఉన్న ఆమెను కుటుంబసభ్యులు గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు అనంతపురం తీసుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న పశువైద్యాధికారులు

గార్లదిన్నె: పాడి రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పశు శాఖ ఏడీ డాక్టర్ రమేష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎగువపల్లిలో పశు విజ్ఞానబడి కార్యక్రమం నిర్వహించారు. ఏడీ మాట్లాడుతూ ప్రభుత్వం పాడి రైతులకు టీఎమ్‌ఆర్ గడ్డి, ఒక కేజీ రూ.6.50 లు, గడ్డి విత్తనాలు కేజీ రూ.24లకు అందిస్తోందన్నారు. ఈసందర్భంగా 35 పశువులకు గర్భకోశవ్యాధులకు చికిత్స అందించారు. పాడి పశువుల పెంపకం, బ్రూసెల్లోసిస్ నిర్మూలన గురించి వివరించారు. పశువైద్యాధికారి డాక్టర్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

పుట్లూరు: విద్యతో మాత్రమే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు కత్తి లక్ష్మినారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం శనగల గూడూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 10 వతరగతిలో ఉత్తమ ప్రతిభ చూసిన విద్యార్థిని తనూషకు రూ.8 వేలు, కరిష్మాకు రూ.6 వేలు నగదు అందజేశారు. హెచ్‌ఎం చౌడేశ్వరప్రసాద్, పెన్షనర్లు వీరారెడ్డి, ఆదినారాయణస్వామి, కుళ్లాయి రెడ్డి, హనుమంతురెడ్డి, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలని వినతి



ఎంపీ రంగయ్యకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

పెద్దవడుగూరు : మండలంలోని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ నేత వెంకటస్వామిగౌడ్, యూత్ నాయకులు శేషారెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, భీమునిపల్లి రామాంజినేయులు కోరారు. ఈ మేరకు శుక్రవారం అనంతపురంలో ఎంపీ తలారి రంగయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతేడాది తీవ్ర వర్షాభావంతో పంటలు సరిగా పండలేదన్నారు. తమ మండలానికి ఇన్సూరెన్స్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రతి గడపకూ సంక్షేమ లబ్ధి

- ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి



పెద్దొడ్డిలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

గుత్తి రూరల్: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి అన్నారు. శుక్రవారం అనగానదొడ్డి, పెద్దొడ్డి గ్రామాల్లో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే, గుంతకల్లు మునిసిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షికి సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపీటీసీ పెద్ద వీరన్న గౌడ్, వైఎస్సార్‌సీపీ నాయకులు మేళతాళాలు, తప్పెట్లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామంలో ప్రతి ఇంటి వద్దకూ వెళ్లి నాలుగేళ్లలో పథకాల ద్వారా ప్రజలకు అందిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ నవరత్నాల పేరుతో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను పార్టీలు, రాజకీయాలు, మతాలుకులాలకు, వర్గాలకు అతీతంగా అందిస్తున్నారన్నారు. చెప్పిన వాటితో పాటుగా చెప్పనివి కూడా అమలు చేస్తున్నారని, 2024 ఎన్నికల్లో సీఎం జగన్ మరోమారు ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సచివాలయ ఉద్యోగులకు ఎమ్మెల్యే ఆదేశించారు. మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ సునీలా యాదవ్, నాయకులు ఉపేంద్రరెడ్డి, బలరామిరెడ్డి, హనుమంతు రెడ్డి, వేల్పుల ఓబుళయ్య, రవి, శ్రీనివాసులు, నాగరాజు, శివయ్య, పెద్దిరాజు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, సచివాలయ రూరల్ కన్వీనర్ సుభాష్‌రెడ్డి, కౌన్సిలర్లు వరదరాజులు, వాల్మీకి శివ, ఫరూక్, రమణ, నరేష్, నాయకులు క్రషర్ మధు, గురుప్రసాద్ యాదవ్, ఈఓఆర్డీ శివాజీరెడ్డి పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

పామిడి: పట్టణంలో శుక్రవారం పామిడి లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రభుత్వ ఆయుష్ సీనియర్ వైద్యాధికారి నల్లపాటి తిరుపతినాయుడు ఆధ్వర్యంలో క్లబ్ జిల్లా చైర్మన్ విరుపాక్షిరెడ్డి సమక్షంలో క్లబ్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. కమిటీ అధ్యక్షురాలిగా డాక్టర్ శాంతిప్రియ, ఉపాధ్యక్షుడిగా పీసీ జయరాంరావు, కార్యదర్శిగా రఘువీర్, కోశాధికారిగా షెక్షావలి, జిల్లా చైర్మన్‌గా డాక్టర్ మురళీకృష్ణ, మెంబర్‌షిప్ చైర్మన్‌గా డాక్టర్ మహబూబ్‌బాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రోషన్ జమీర్, క్లబ్ డైరెక్టర్స్‌గా శ్రీధర్, ముండే షెక్షావలి, ఖాజావలి ఎన్నికయ్యారు. క్లబ్ సేవలను విస్తరింపజేయాలని ఈసందర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు నూతన కమిటీకి సూచించారు.

శాకంబరిగా పెద్దమ్మ



శాకంబరి అలంకరణలో పెద్దమ్మతల్లి

యాడికి: మండల కేంద్రంలో పలు చోట్ల ఆషాఢ మాసం శుక్రవారాన్ని పురస్కరించుకుని అమ్మవారి ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అమ్మవారిని శాకంబరిదేవిగా అలంకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, భక్తిగీతాలాపనలు జరిగాయి. భక్తులు అమ్మవారికి టెంకాయలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు.

తాడిపత్రి అర్బన్: స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో శుక్రవారం అమ్మవారు శాకంబరిగా భక్తులకు దర్శనమిచ్చింది. మహిళలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారికి సామూహిక లలితా సహస్రనామ పారాయణం, గోరింటాకు, కుంకుమార్చన చేశారు.

గుంతకల్లుటౌన్: పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలోని లలితా త్రిపుర సుందరిదేవి శాకంబరిగా భక్తులకు దర్శన మిచ్చారు. భక్తాదులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

బుక్కరాయసముద్రం: ముసలమ్మ కట్ట వద్ద వెలసిన రాజ రాజేశ్వరి దేవి శాకబరిగా శుక్రవారం భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయాన్నే ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

ఎఫ్‌పీఓకు వాహనం మంజూరు



కోటంక ఎఫ్‌పీఓకు మొబైల్ వాహనం అప్పగిస్తున్న నాబార్డు డీడీఎమ్ అనురాధ

గార్లదిన్నె: రైతు ఉత్పత్తిదారుల సంఘంతో రైతులు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని నాబార్డు డీడీ ఎమ్ అనురాధ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కోటంకలో రైతు ఉత్పత్తి దారుల సంఘం (ఎఫ్‌పీఓ) సంఘాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 12న నాబార్డు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎఫ్‌పీఓ సభ్యులు పంట ఉత్పత్తులను రవాణా చేయడానికి, అమ్మకాలు జరపడానికి వీలుగా నాబార్డు నుంచి రూ.6 లక్షలు వ్యయంతో మొబైల్ రూరల్ మార్ట్ కోసం వాహనం అందజేశామన్నారు. రైతులు వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

పెద్దవడుగూరు: రావులుడికి గ్రామంలో ఓ మహిళకు శుక్రవారం ఆత్మహత్యకు యత్నించింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన గాయత్రి కుటుంబ సమస్యలతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో విషద్రావకం తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యుల అనంతపురం రెఫర్ చేశారు.

వ్యక్తి మృతి

పెద్దవడుగూరు : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి శుక్రవారం మృతి చెందాడు. వివరాలు.. గురువారం సాయంత్రం మిడుతూరు వద్ద రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఘటనలో మిడుతూరుకు చెందిన ఆదినారాయణ, నాయనపల్లి క్రాస్‌కు చెందిన అంకన్నకు తీవ్రగాయాలయ్యాయి. వారిని గుత్తిలో ప్రాథమిక చికిత్స అనంతరం అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఆదినారాయణ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

వైఎస్సార్ బీమా తక్షణసాయం అందజేత

తాడిపత్రి: గన్నెవారిపల్లికి చెందిన బూసా బాల ఓబులేసు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలను శుక్రవారం ఎంపీటీసీ రవికుమార్ మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

గుంతకల్లుటౌన్: అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. కళాశాల విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణ కార్యదర్శి శివరాజ్, నాయకులు నాగేంద్ర, రామలింగేశ్వర్, సురేంద్ర పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

గుంతకల్లు: స్థానిక మార్కెట్ యార్డ్, పారిశ్రామికవాడ ఏరియాల్లోని 11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతు చేయనున్నారు. ఈ నేపథ్యంలో గుంతకల్లు టౌన్, మండలంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో డీఈ రంగస్వామి తెలిపారు.

ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్‌పై దాడి

గుత్తి: పట్టణ శివారులోని గుంతకల్లు రోడ్డులో చెరువుకట్ట వద్ద శుక్రవారం ఆర్టీసీ డ్రైవర్ హుస్సేన్, కండక్టర్ వినయ్‌కుమార్‌పై ఇద్దరు వ్యక్తులు దాడి చేశారు. వివరాలు.. అబ్బేదొడ్డి గ్రామానికి చెందిన రామాంజనేయులు, సురేష్ బైక్‌పై గుత్తి నుంచి అబ్బేదొడ్డికి బయలుదేరారు. అయితే చెరువుకట్ట వద్దకు రాగానే లారీ రావడంతో ఆర్టీసీ డ్రైవర్ బస్సును పక్కకు తిప్పాడు. అయితే ఈ సమయంలో బస్సు తమకు తగిలి ఉంటే తమ పరిస్థితి ఏంటంటూ రామాంజనేయులు, సురేష్ డ్రైవర్, కండక్టర్లపై దాడికి పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

శింగనమల: రజకులను ఎస్సీ జాబితాలోకి చేర్చాలని ఏపీ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర నాయకులు సీ.లింగమయ్య కోరారు. ఈనెల 21న అనంతపురంలో తలపెట్టిన రజక సంఘం రాష్ట్ర సదస్సు పోస్టర్లను శుక్రవారం శింగనమలలో విడుదల చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి నాగయ్య, నాయకులు నాగప్ప, చితంబరప్ప, పెద్ద రంగయ్య, లక్ష్మన్న, వరదరాజులు, వెంకటేశు పాల్గొన్నారు.

ఇసుక లారీల సీజ్

తాడిపత్రి అర్బన్: వెంకటరెడ్డిపల్లి సమీపంలో అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను సెబ్ పోలీసులు పట్టుకున్నారు. లారీ డ్రైవర్లు కుమ్మరి సురేష్, ఆవుల గంగాధర్ అరెస్ట్ చేసి లారీలను సీజ్ చేసి కేసు నిమిత్తం రూరల్ పోలీసులకు అప్పగించినట్లు సెబ్ అధికారి విజయ్‌కుమార్ తెలిపారు.

చౌడేశ్వరీదేవి బోనాల మహోత్సవం

పెద్దవడుగూరు : మండల కేంద్రంలో శుక్రవారం చౌడేశ్వరీదేవికి భక్తులు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ఆలయానికి వెళ్లి సమర్పించారు.

ఉపాధ్యాయులకు సన్మానం

తాడిపత్రి: యర్రగుంటపల్లి ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్తున్న హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఎస్జీటీ లావణ్యలతను శుక్రవారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఎంఈఓలు నాగరాజు, రామగోవిందు, హెచ్‌ఎంలు శ్రీదేవి, రామాంజనేయులు, శ్రీనివాసులు, ఎంపీటీసీ కిశోర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా దండోరా ఆవిర్భావ దినోత్సవం

తాడిపత్రి అర్బన్: స్థానిక భగత్‌సింగ్ నగరలోని కార్యాలయం వద్ద దండోరా ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దిరాజు, ఆదినారాయణ, చింతా పురుషోత్తం, సిబి రవి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి

శింగనమల: వెస్ట్ నరసాపురంలో శుక్రవారం రోడ్డు ప్రమాదంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త పోలీసులు తెలిపిన వివరాలు మేరకు.. గ్రామానికి చెందిన కురబ కొండన్న(60) కురబ కొండన్న బైక్‌పై తన తోట వద్దకు వెళుతుండగా గురుగుంట్లకు చెందిన మురళీ బైక్ మీద వేగంగా వచ్చి ఢీకొన్నాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కొండన్నను అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో బెంగళూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. మృతుడికి భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులున్నారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నేత ఆలూరు ఎర్రిస్వామిరెడ్డి, మండల కన్వీనర్ నగేష్, డీలరు మల్లికార్జునరెడ్డి ఆస్పత్రికి వెళ్లి కొండన్న మృతదేహానికి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

తాడిపత్రి అర్బన్: పట్టణానికి చెందిన కరీముల్లా తల్లి రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. అంత్యక్రియలకు ఆర్థిక ఇబ్బంది ఏర్పడడంతో విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నేత, ఫయాజ్‌బాషా ట్రస్టు చైర్మన్ హీరాపురం ఫయాజ్ బాషా కరీముల్లాకు రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. కౌన్సిలర్ రియాజ్, వక్ఫ్‌బోర్డు చైర్మన్‌షాషావలి వైఎస్సార్ సీపీ నేత చవ్వా రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.